




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 1, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## సైబర్ నేరగాళ్ల భరతం పడతాం



- 8200 మంది కమాండోలతో కట్టడి
- శాంతిభద్రతల నిర్వహణలో ఏఐ
- సోషల్ సైకోలపై ఉక్కుపాదం

డీజీపీ హరీశ్ గుప్తా ప్రకటన

2లో

## రాష్ట్రపతినే అవమానిస్తారా..?



### సోనియా, రాహుల్ క్షమాపణ చెప్పాలి

### ముర్ము పట్ల వారి వ్యాఖ్యలు సరికాదు: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విషయంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖల పట్ల కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతిని సోనియా, రాహుల్ గాంధీ అవమానించడం అనాది

(మిగతా 2వ పేజీలో)



## ఆప్ ఢిల్లీ అభివృద్ధిని అడ్డుకుంది

**రాజధానిని రాజకీయ ఏటీఎంలా వాడుకుంటోంది**

**ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ అభివృద్ధిని ఆప్ అడ్డుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల్లో పార్టీ పురోగతి కోసం ఢిల్లీని రాజకీయ ఏటీఎంలా వాడుకుంటోందన్నారు. మోదీ శుక్రవారం నాడిక్కడ ద్వారకలో ప్రచారసభలో మాట్లాడారు. ఢిల్లీ పురోభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారును ఎన్నుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అధునాతన ఢిల్లీకి బీజేపీ కట్టుబడి ఉందనడానికి ఇటీవల ప్రారంభించిన యశోభూమి కన్వెన్షన్ సెంటర్ ఉదాహరణ అన్నారు. వేరే రాష్ట్రాల్లో విస్తరించేందుకు ఆప్ ఢిల్లీ వనరులను ఖాళీ చేసిందని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీని ఏటీఎం కార్డు లాగా వాడుకుంటోందన్నారు. కాంగ్రెస్ రాజకుటుంబం గిరిజన రాష్ట్రపతిని అవమానించిందన్నారు. ఆప్ ప్రభుత్వం తమ సమయమంతా ఇతర రాష్ట్రాలతో పేచీలకే వెచ్చిస్తోందని మండిపడ్డారు. కేంద్రంతోనూ, ఉత్తరప్రదేశ్, హరియాణాలతో నిత్యం కలహిస్తోందన్నారు. దాంతో ఢిల్లీ అభివృద్ధి కుంటుపడుతోందున్నారు.

# నేను కొడితే.. వట్టిగ ఉండదు: కేసీఆర్



**4 రోజులు కానీయ్ అని చూస్తున్నా... ఎర్రవల్లిలో పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్**

హైదరాబాద్: "రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను నేను గంభీరంగా, మౌనంగా చూస్తున్నా.. నాకు కొడితే వట్టిగా కొట్టుడు అలవాటు లేదు కదా. నాలుగు రోజులు కానీయ్ అన్నట్లు చూస్తున్నా. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. సంగమేశ్వర, బసవేశ్వర, పాలమూరు ఎత్తిపోతల పథకాలు నిలిచిపోయాయి. కాళేశ్వరం ప్రాజెకు ను ఎండబెడుతున్నరు. ఈ అన్యాయాలపై ఫిబ్రవరి నెలాఖరులో బహిరంగ సభ పెట్టి వీళ్ల సంగతి చూడాలి. పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి తెలంగాణ శక్తిని మరోమారు చాటాలి. కాంగ్రెస్ మెడలు వంచి భవిష్యత్తు కోసం కొట్లాడాలి' అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామం నుంచి వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

- రాష్ట్రంలో జరుగుతున్నవి గంభీరంగా, మౌనంగా చూస్తున్నా
- ఏడాదిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు
- నాలుగైదు నెలలైతే జీతాలూ ఇవ్వడం కష్టమనే దుస్థితి
- పాలనలో లోపాలను ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు దొరికితే కొడతామన్నట్టు జనం ఉన్నారు
- ప్రాణం పోయినా సరే.. తెలంగాణకు గులాబీ జెండాయే రక్షణ
- ప్రత్యక్ష పోరాటాలు లేవదీసి నీళ్లు, ప్రాజెక్టులు సాధించుకుందాం
- ఫిబ్రవరి చివరిలో సభతో తెలంగాణ శక్తి చాటుదామని పిలుపు

## కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదు

**పట్టణాల్లో అభివృద్ధి కుంటుపడింది**

**మా పాలనలో విజన్‌తో పట్టణాభివృద్ధి : కేటీఆర్**





## 9 రోజులు తల్లి మృతదేహంతోనే ఇద్దరు కూతుళ్లు

అనారోగ్యంతో తల్లి చనిపోయిందనే బాధలో డిప్రెషన్‌లోకి..

దహన సంస్కారాలకు డబ్బుల్లేక, ఏం చేయాలో పాలుపోక దీనస్థితిలో..



## దమ్ముంటే అసెంబ్లీకి రా.. తేల్చుకుందాం

### మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

- మొగిలిగిద్ద బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- ఫామ్‌హౌస్‌లో పడుకుని ఎవరిని గంభీరంగా చూస్తున్నావ్..
- త్వరలో అసెంబ్లీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చ
- పొంకనాలు కొట్టడం కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా
- నీ రాక కోసం ప్రజలెవరూ ఎదురు చూడటం లేదు
- వేములవాడ రాజన్నను మోసం చేసిన చరిత్ర నీది
- కేసీఆర్ ఓ చెల్లని వెయ్యి రూపాయల నోటు
- ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదని వ్యాఖ్య

రంగారెడ్డి : కేసీఆర్ గత 14 నెలలుగా ఫామ్‌హౌస్‌లో పడుకొని గంభీరంగా చూస్తున్నానని అంటున్నారు. ఎవరిని చూస్తున్నావు? ఎందుకు చూస్తున్నావు? బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశంపై చర్చించేందుకు ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నాం. ఫామ్ హౌస్‌లో పడుకుని పొంకనాలు కొట్టడం కాదు. దమ్ముంటే అసెంబ్లీకి రా.. అన్ని లెక్కలు తేల్చుకుందాం." అని మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌లో పడుకొని కొడుకు, అల్లుడిని ఊర్లపైకి ఉసిగొల్పుతున్నడు. జహంగీర్‌పీర్ దర్గా, వేములవాడ రాజన్నలను మోసం చేసిన చరిత్ర నీది. నీ రాక కోసం తెలంగాణ ప్రజలెవరూ ఎదురు చూడటం లేదు. నువ్వో చెల్లని వెయ్యి రూపాయల నోటువు. ఆ నోటును ఎవరైనా జేబులో పెట్టుకునిపోతే.. జైలుకు వెళ్లడం ఖాయం. కొడితే బలంగా కొడతానని అంటున్నారు. కొట్టడం కాదు ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకో. సోషల్ మీడియా టిక్‌టాక్‌లో తనకు ఎక్కువ మార్కులు వచ్చాయని గొప్పలు చెప్పుకొంటున్నారు. సల్మాన్‌ఖాన్‌కు రాఖీ సావంత్‌కు మధ్య పోటీపెడితే ఎక్కువ లైకులు రాఖీ సావంత్‌కే వచ్చాయి. అంత మాత్రన సల్మాన్‌ఖాన్

(మిగతా 2వ పేజీలో)

## రేవంత్.. గద్దర్‌ను అవమానించింది ఎవరు?

### ::: బండి సంజయ్ ఫైర్



హైదరాబాద్: ప్రజా గాయకుడు గద్దర్‌ను జీవితాంతం అవమానించింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. గద్దర్‌ను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పింది ఎవరు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకనైనా సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు మానేసి ఆరు గ్యారంటీలు.. 420 నకిలీ వాగ్దానాలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. దీంతో, మరోసారి బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్‌కు కౌంటరిచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ట్విట్టర్‌లో..'పద్మా అవార్డులు ఇవ్వనందుకు నాంపల్లి ఏరియా పేరు మారుస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలకు నవ్వకుండా ఉండలేకపోతున్నాను. ఇదేమైనా చిన్న పిల్లల ఆటా సీఎం చెప్పాలి. గద్దర్‌ను జీవితాంతం అవమానించింది ఎవరు? కాంగ్రెస్ పార్టీ కాదా?. గద్దర్‌పై ఉపా కేసు ఎవరు పెట్టారు? కాంగ్రెస్ పార్టీనే కదా. గద్దర్ పై 21 కేసులు పెట్టింది ఎవరు?. గద్దర్‌ను పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పింది ఎవరు? కాంగ్రెస్ పార్టీనే కదా. పార్టీలను పక్కన పెడితే దుద్దిల్ల శ్రీపాదరావు.. చిట్టెం నరసింహారెడ్డి వంటి నాయకులు.. ఇంకా చాలామంది ఐపీఎస్ అధికారులు.. పోలీసు కుటుంబాలు నక్సలిజానికి బాధితులు కాదా?. తెలంగాణ హెూంమంత్రిగా కూడా ఉన్న సీఎం మాట్లాడే మాటలు ఇవేనా?. సీఎంకు తన ఈగో ప్రదర్శించాలనుకుంటే నాంపల్లి పేరు

(మిగతా 2వ పేజీలో)

# 'ఐటీ' కటాక్షించేనా?

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల పెరుగుదల చాలా తక్కువగా ఉండటం ఆర్థిక అసమానతలను పెంచుతుందని సర్వే పేర్కొంది. అయితే దేశ ఆర్థిక పరిస్థితేమీ అంత గొప్పగా లేదు. వృద్ధి నెమ్మదించింది. అమెరికాలో ట్రంప్ విజయం సాధించుటమేకాక... భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు పెంచుతామని బెదిరిస్తున్నారు. స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థలు పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నాయి. గడిచిన కొన్నేళ్లుగా విపరీతంగా పెరగటంతో... ఇపుడు బ్లూచిప్, చిన్న, పెద్ద అనే తేడాల్లేకుండా అన్ని కంపెనీల్లోనూ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఫారిన్ ఫండ్స్) తమ వాటాలను అయినకాడికి తెగనమ్మేస్తున్నాయి. ఇక ద్రవ్యోల్బణం పెరుగుతోంది... డాలర్‌తో పోలిస్తే రూపాయి భారీగా పతనమవుతోంది. నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందే తప్ప తగ్గటం లేదు. ఇలాంటి సమస్యలతో దేశం ఉక్కిరిబిక్కిరవుతున్న సమయంలో 2025%-%26 కేంద్ర బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్(%చీఱతీఎఖశ్రీఖ రాఱ్‌ష్ఞుతీఖఎఖఅ%) పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నారు. ఆమె వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశమొదుతున్నా... మోదీ ప్రభుత్వం మూడోసారి గెలిచాక ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్.

ఎందుకంటే ఎన్నికలు సంవత్సరం మధ్యలో రావటంతో మిగిలిన కాలానికి ఓటాన్ అకౌంట్‌తో నెట్టుకొచ్చారు. మరి ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవాలంటే సరికొత్త గేమ్ ఛేంజర్ విధానాలు అవసరమన్నది నిపుణుల మాట. ఒకవైపు పేద, మధ్య తరగతి వర్గాలకు తగిన రక్షణ కల్పిస్తూనే.. వృద్ధిని పరుగులెత్తించాల్సిన బాధ్యత ఈసారి బడ్జెట్లో ఆర్థిక మంత్రి ఏ మేరకు నెరవేరుస్తారన్నదే సర్వత్రా చర్చనీయమవుతోంది.

**ఆదాయపు పన్నులో మరింత ఊరట!**

బడ్జెట్ వచ్చిందంటే మధ్య తరగతి ఎదురుచూసేది ఆదాయపు పన్ను సవరణల గురించే. ఈసారి ఆదాయ పన్ను విషయంలో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలను ప్రకటించే అవకాశముందని సామాజిక మాధ్యమాల్లో రకరకాల కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్ల కిందట ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని తెచ్చింది. ఎలాంటి మినహాయింపులూ లేకుండా పన్ను శ్లాబులను మాత్రం సవరించింది. పాత పన్ను విధానంలోనైతే గృహ రుణం, స్కూలు ఫీజుల నుంచి మనం చేసిన వివిధ సేవింగ్స్‌ను కూడా మినహాయించుకునే అవకాశముండేది. కొత్త విధానంలో అలాంటి మినహాయింపులేవీ లేవు. కాకపోతే పన్ను రేట్లు కాస్త తక్కువ. జీతాన్ని బట్టి ప్రస్తుతం ఎవరి లెక్కలు వారు వేసుకుని, ఎవరికి ఏది అనుకూలమంటే దాన్ని ఎంచుకుంటున్నారు. కాకపోతే రెండేళ్ల ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో ఆకర్షణీయమైన మార్పులు చేస్తూ...

పాత పన్ను విధానం నుంచి ఎవరికి వారు స్వచ్ఛందంగా కొత్త విధానంలోకి మారేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈసారి పాత విధానం వృథా అనేలా చేసే అవకాశం కనిపిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో కొత్త పన్నుల విధానంలో 72 శాతం మందికి పైగా రిటర్నులు దాఖలు చేశారు. పాత పన్నుల విధానాన్ని రద్దు చేసి.. కొత్త పన్నుల విధానంలో పలు రాయితీలను ప్రకటించడం ద్వారా మధ్య తరగతి ప్రజల ఆగ్రహాన్ని కట్టడి చేయవచ్చన్నది ఆర్థిక మంత్రి ఆలోచనగా ఉన్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. నిపుణుల అంచనాల ప్రకారం... కొత్త విధానంలో రూ.10 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని, రూ.15%-%20 లక్షల వరకు ఆదాయానికి 25 శాతం కొత్త పన్ను శ్లాబ్‌ను ప్రవేశపెట్టాలనే వాదనలు బలంగా వస్తున్నాయి. ఆర్థిక మంత్రి గనక ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటే బడ్జెట్లో మధ్య తరగతికి మేలు జరిగినట్లే. బడ్జెట్ సమావేశాల ఆరంభానికి ముందు... శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు పన్ను మినహాయింపులపై ఆశలు పెంచేలా ఉన్నాయి. మధ్యతరగతి, పేదలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ... వారికి లక్ష్మీ కటాక్షం లభిస్తుందని పేర్కొనడం గమనార్హం.

# రాష్ట్రపతినే అవమానిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)



నుంచి ఆ పార్టీ కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగమేనని విమర్శించారు. విదేశీ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ కీర్తిని దిగజార్చడానికి ఎంతకైనా దిగజారిపోయి పని చేస్తున్న కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులు సోనియా, రాహుల్ గాంధీ.. రాష్ట్రపతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను, రాజ్యాంగ వ్యవస్థలను, రాజ్యాంగం ప్రకారం నియమితులై అత్యున్నత పదవులను అలంకరించిన వ్యక్తులను.. దేనినీ, ఎవరినీ వదలకుండా అవమానించే సంప్రదాయాన్ని కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులు అనాది నుంచి కొనసాగిస్తూ వస్తున్నారని విమర్శించారు. అధికార దాహంతో వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్, సీబీఐ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలకు కాంగ్రెస్ నాయకులు రాజకీయాలను అంటగడతారని, దేశ అత్యున్నత పదవిని అలంకరించిన ఆదివాసీ మహిళను అవమానిస్తారని ధ్వజమెత్తారు. ఉభయ సభలను ఉద్దేశించి దేశం సాధించిన లక్ష్యాలను ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ముర్ము చేసిన ప్రసంగాన్ని 'బోరింగ్' అని రాహుల్ గాంధీ మాట్లాడటం దేనికి సంకేతమని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు

# సమన్వయంతో పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయాలని సూచించారు. ఏ ఎన్నికలు వచ్చినా మనం గెలిచినప్పుడే సుస్థిర పాలన సాధ్యమవుతుందన్నారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లోనే అన్ని ఇబ్బందులను అధి గమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. "రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థికసాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈ విషయాలన్నీ ఓటర్లకు వివరించండి" అని చంద్రబాబు కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని, ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయని ఈ విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలన్నారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**వ్యవస్థలు ధ్వంసం చేసి ధర్నాలా?: సోమిరెడ్డి**

అన్ని వ్యవస్థలనూ ధ్వంసంచేసిన వైసీపీ నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం విమర్శించారు. 'వైసీపీ హయాంలో తప్పులు చేసినవారిపై చర్యలు తీసుకోవడానికి అధికార వ్యవస్థలో ఇంకా నిర్లిప్తత ఎందుకో అర్థం కావడంలేదు. ఏ1, ఏ2 సహా వైసీపీ హయాంలో తప్పుచేసిన వారందరిపైనా ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. మీడియాలో సాక్ష్యాలతోసహా వైసీపీ అక్రమాలు అవినీతిని రోజూ వెలుగులోకి వస్తోంది. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ దుస్థితిపై అసర్ నివేదిక చూసి వైసీపీ నేతలు తలెక్కడ పెట్టుకుంటారు?' అని అన్నారు.

# సైబర్ నేరగాళ్ల భరతం పడతాం

అమరావతి,: రాష్ట్రంలో సైబర్ నేరాలు సవాలుగా పరిణమించాయని, వాటి కట్టడికి సైబర్ కమాండోలను రంగంలోకి దించుతున్నట్లు నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. 200 మంది పోలీసులకు కాన్పూర్ ఐఐటీలో అత్యంత అధునాతన శిక్షణ ఇప్పించి సైబర్ నేరగాళ్ల భరతం పడతామని హెచ్చరించారు. ఏపీ పోలీసింగ్‌ను ఏఐ పోలీసింగ్‌గా మార్చే ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈసీ ఎంపిక చేసిన డీజీపీగా సార్వత్రిక ఎన్నికలు సమర్థంగా నిర్వహించిన ఆయన శుక్రవారం రెండోసారి పోలీస్ బాస్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, విజన్-2047 లక్ష్య సాధనలో శాంతిభద్రతల నిర్వహణ కీలకమని, ఏపీ పోలీసింగ్‌ను ఆ దిశ గా తీసుకెళ్తానని తెలిపారు. అస్త్రం పేరుతో బెజవాడ పోలీసులు తీసుకొచ్చిన యాప్ సత్ఫలితాలను ఇస్తోందని, ట్రా ఫిక్ సమస్యలకు గూగుల్‌తో అనుసంధానమై వారు చేస్తున్న కృషి ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవాన్ని పెంచింద న్నారు. పల్నాడు పోలీసులు డిజిటల్ బారికేడ్స్ ఈ కోవలోకే వస్తాయని వివరించారు. డయల్ 100, 1930, 112 నంబర్లకు వచ్చే కాల్స్‌కు స్పందించే సమయాన్ని తగ్గించి నేరాల నియంత్రణకు కృషిచేస్తామని చెప్పారు. సోషల్ మీడియా సైకోలపై ఇప్పటికే పోలీసు శాఖ కఠినంగా ఉందని, హద్దులు మీరి దూ షణలకు దిగితే ఉక్కుపాదం మోపుతామన్నారు. 'రాష్ట్రంలో ప్రభుత్వ పెద్ద టెక్నాలజీ గురించే ఎక్కువ తపన పడుతున్నారు.. ప్రజల సంతృప్తే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు.. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు, ప్రజల నుంచి సంతృప్తి వివరాల సేకరణ దీనికి నిదర్శనం. పోలీసింగ్‌లోనూ ఇది తప్పదు.. ఎవరైనా వాట్సాపలో పోలీసుల గురించి పోస్టు చేస్తే అది నేర నియంత్రణ కోసం చేపట్టిన చర్యగానే ఉండాలి తప్ప పాత పద్ధతిలో ఉంటే ఇబ్బందులు తప్పవు.. ఇవన్నీ గుర్తించి మిమ్మల్ని మీరు సంస్కరించుకోండి.. క్షేత్రస్థాయి సిబ్బందిలోనూ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నించండి. ఏపీ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంటుంది' అని నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సూచించారు. మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం సాయంత్రం డీజీపీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన జిల్లా ఎస్పీలు, డీఐజీలు, పోలీసు కమిషనర్లు, సీనియర్ ఐపీఎసలతో సమీక్షించారు. పదవీ విరమణ చేసిన ద్వారకా తిరుమలరావుకు పోలీసు ఉన్నతాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం మంగళగిరి పోలీసు బెటాలియన్‌లో విదాయ్ పరేడ్ నిర్వహించి పోలీసు శాఖకు చేసిన సేవల్ని కొనియాడారు. తిరుమలరావు మాట్లాడుతూ 35ఏళ్లు శరీరంపై ఉన్న యూనిఫామ్‌ను వదిలిపెట్టడం బాధగా ఉందన్నారు. తిరుమలరావును పూల జీపుపై గౌరవంగా హెడ్ క్వార్టర్స్ నుంచి తీసుకొచ్చి సాగనంపారు.



# దమ్ముంటే అక్కడికి రా.. నువ్వో నేనో చూసుకుందాం..

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

**హామీలు ఇచ్చి..**

పాలమూరును సైతం కేసీఆర్ ఎండబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారని.. కానీ ఎవరూ బాధపడడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చామని గుర్తు చేశారు.

**రుణ మాఫీ వడ్డీలకే సరిపోయింది..**

గత ప్రభుత్వం విద్యా శాఖను సైతం నిర్వీర్యం చేసిందంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. ఆ ధనిక రాష్ట్రం తెలంగాణను కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. 2023లో తమకు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి అప్పగించారన్నారు. గత ప్రభుత్వం రూ.18 వేల కోట్లే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. 60 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తన కంటే ఎక్కువ లైక్‌లు.. వచ్చాయని కేసీఆర్ చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర మంత్రి, సీఎంగా చేసిన వ్యక్తి.. లైక్‌లు ఎక్కువ వచ్చాయని సంబరపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. సల్మాన్ ఖాన్ రాఖీసావంత్ కు కూడా మధ్య పోటీ పెడితే రాఖీసావంత్ కె ఎక్కువ లైకులు వచ్చాయని అంతమాత్రాన సల్మాన్ ఖాన్ హీరో కాకుండా పోతాడా అని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొను.. నువ్వో నేనో చూసుకుందామని కేసీఆర్‌కు స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు.. ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయన్నారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదని చెప్పారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఆ క్రమంలో150 ఏళ్లు పూర్తి చేసుకొన్న మొగిలిగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగిలిగిద్ద పాఠశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎందరో ప్రముఖులు ఈ పాఠశాల్లో చదివారని గుర్తు చేశారు. అలాగే ఈ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి.. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించానని చెప్పారు. మొగిలిగిద్దకు సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం హయాంలో టీచర్ నియామకాలు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే ఏళ్ల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. కానీ తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇక గత ప్రభుత్వం యూనివర్సిటీలను సైతం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత సర్కార్.. వాటిని పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం రాగానే వీసీలను నియమించామని.. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. భవిష్యత్తుపై పెట్టుబడి అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విద్యా శాఖ తన వద్దే ఉందని.. నిత్యం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచ లేదన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచాలని.. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా.. బంగారు పతకం సాధించలేదని.. కానీ దక్షిణకొరియాలో కోటి మంది ఉన్నా 32 బంగారు పతకాలు సాధించిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు

# ఏడాదిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి తెలంగాణ శక్తిని మరోమారు చాటాలి. కాంగ్రెస్ మెడలు వంచి భవిష్యత్తు కోసం కొట్లాడాలి' అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు(%ఖఎతీ%) పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామం నుంచి వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు.



**వివరాలు ఆయన మాటల్లోనే...**

"మన పార్టీకి కులం, మతం, జాతి అనే భేదభావం లేదు. తెలంగాణ సరిహద్దు లోపల ఉన్న వారందరికీ న్యాయం జరిగి బాగుపడాలి. తెలంగాణకు అన్యాయం జరిగితే కొట్లాడేందుకు ఎవరూ ముందుకు రారు. ప్రాణం పోయినా సరే తెలంగాణకు రక్షకులం మనమే. తెలంగాణ హక్కుల కోసం తెగించి కొట్లాడాల్సింది బీఆర్ఎస్ అనే విషయంలో రెండో మాటే లేదు. ప్రత్యక్ష ప్రజా పోరాటాలు లేవదీసైనా సరే ప్రాజెక్టులు, నీళ్లు సాధించుకోవాలి. అవసరమైన సందర్భంలో నేను, జిల్లా నాయకులు ఇచ్చే పిలుపునకు స్పందించి ప్రజలకు జరిగే అన్యాయాలపై ఎదురు తిరిగి కొట్లాడాలి. తెలంగాణ కోసమే బయలుదేరిన గులాబీ జెండా తెలంగాణను సాధించి దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టింది.

**కాంగ్రెస్ మోసాలకు బలయ్యారు..**

ఇన్నాళ్లూ కోటి రూపాయలు పలికిన భూమిని ఇప్పుడు రూ.50లక్షలకు కొనే పరిస్థితి లేదు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మార్చి వరకు రూ.15వేల కోట్ల ఆదాయం తగ్గుతోందని కాగ్ రిపోర్టు చెబుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా ఆదాయంలో రూ.15 వేల కోట్ల వృద్ధిని సాధించింది. ఇప్పుడు మరో నాలుగైదు నెలల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే కష్టమనే పరిస్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉంది. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వలేని విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించారు.దమనం ప్రాజెక్టులు, చెరువుల కింద నీటి తీరువా రద్దు చేసి రైతులకు ఎన్నో సదుపాయాలు కల్పించాం. కానీ కొన్ని నియోజకవర్గాల్లో అత్యాశకు పోయి ఓట్లేసి బావిలో పడ్డారు. మంది మాటలు పట్టుకుని మార్వాణం పోతే మళ్లీ వచ్చేసరికి ఇల్లు ఆగమైందన్నట్టు పరిస్థితి తయారైంది. తులం బంగారం ఇస్తామంటే నమ్మి ఓటేస్తే ఏమవుతుందో తెలంగాణలో మంచి గుణపాఠం అయింది. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టు కాంగ్రెస్ మోసాలకు బలయ్యారు.

**ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నరు..**

రైతుబంధుతో వ్యవసాయం మెరుగై అప్పులు తీర్చుకుని, చిట్టీలు వేసుకునే పరిస్థితి వచ్చింది. ఇప్పుడా సంతోషం మంటగలిసింది. వాళ్లు ఎన్నికల సమయంలో ఇస్తరో ఎప్పుడు ఇస్తరో దేవుడికే ఎరుక. కరోనా సమయంలో మేం రైతుబంధు ఇచ్చి రైతులను కాపాడుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ముస్లింల ఓట్లు వేయించుకుని వారి బాగోగులను పట్టించుకోవడంలేదు. మనం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల ద్వారా పేద విద్యార్థులకు కాన్వెంట్ విద్య అందిస్తే.. ఇప్పుడు పిల్లలు విషాహారం, పురుగుల అన్నం, కడుపునొప్పితో ఇంటి బాట పడుతున్నరు. కాంగ్రెస్ పాలన లోపాలను ప్రశ్నిస్తే పోలీసు స్టేషన్లకు పట్టిస్తున్నారు. ఏడాది పాలనతోనే కాంగ్రెస్ వాళ్లు దొరికితే కొడతం అన్నట్లుగా జనం ఉన్నరు.

# ఆప్ ఢిల్లీ అభివృద్ధిని అడ్డుకుంది

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి వాళ్లు అధికారంలో ఉంటే అభివృద్ధిలో ఢిల్లీ వెనుకబడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కలహాలలో మునిగితేలే ప్రభుత్వం కంటే సమన్వయంతో ముందుకు సాగే ప్రభుత్వం ఢిల్లీకి అవసరమన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూసే ప్రభుత్వం కావాలన్నారు. బీజేపీని గెలిపిస్తే అవినీతిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అన్నా హజారే ఉద్యమాన్ని అపహస్యం చేస్తూ ఆప్ సర్కార్ అవినీతిలో మునిగిపోయిందని, ప్రజలకు ద్రోహం చేసిందని మోదీ అన్నారు. ఢిల్లీ బడ్జెట్‌లో ఆప్ 20 శాతమే అభివృద్ధిపై ఖర్చు పెడుతోందని, మౌలికసదుపాయాలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజల కోసం డబ్బు ఖర్చు పెట్టకుండా సొంత ప్రచారానికి నిధులు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. అద్దాల మేడలో నివసించే వాళ్లు పేదల ఇళ్ల గురించి పట్టించుకోరని, ఆప్ మధ్యతరగతికి వ్యతిరేకమని మోదీ అన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే ఆప్ ప్రభుత్వం అక్రమాలను తవ్వితీస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాగ్ నివేదికను ఢిల్లీ సర్కారు తొక్కిపెట్టాలని చూసిందని ఆరోపించారు. మద్యం పాలసీతో సహా ఆప్ విధానాలను కాగ్ తప్పుపట్టిందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే కాగ్ నివేదికను ప్రవేశపెడతామని మోదీ అన్నారు. ఢిల్లీ అభివృద్ధికి శాయశక్తులా బీజేపీ సర్కారు కృషి చేస్తుందన్నారు. దోపిడి, అబద్ధాల నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. ఢిల్లీ ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే తన కల అని, ఆప్ దీనిని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లను పేదలకు కేటాయించకుండా ఆప్ అడ్డుకుంటోందని, తాము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు అందేలా చూస్తామని, ఇది తన గ్యారంటీ అని మోదీ పేర్కొన్నారు.

## ఎర్రకుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను యాంత్రిక పద్ధతిలో తొలగించాలి - వి. ఎస్. బోస్



నాచారం, జనవరి 31, వార్త మిర్రర్ :

నాచారం ఎర్రకుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను యాంత్రిక పద్ధతిలో జేసీబీ ద్వారా తొలగించాలని, గుర్రపు డెక్కను కార్మికుల చేత తీయించడం దుర్మార్గమైన చర్య అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ అన్నారు. నాచారం లోని ఎర్రకుంట చెరువును సీపీఐ బృందం పర్యటించి, ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికార యంత్రాంగం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తుందని అన్నారు. యంత్రాలతో జరిగే పనిని కార్మికులతో చేయించడం వలన కార్మికులు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. గుర్రపు డెక్క చెరువు నుండి తొలగించే క్రమంలో చెరువులో చనిపోయిన జంతువులు, పాములు ఉండడం వాటిపై క్రిములు ఉన్నాయని, చెరువు అంతా దుర్గంధంతో వాసన వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికులు తమకు చెప్పారన్నారు. ఇటీవలే హెచ్ఎంటి నగర్ చెరువులో ఏర్పడిన గుర్రపు డెక్కను జేసీబీ పరికరంతో తొలగించారని, మరి అదే యంత్రంతో ఎర్రకుంట చెరువును శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎంటమాలజీ డిపార్ట్మెంట్ అధికార యంత్రాంగం కార్మికుల విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనబర్చవద్దని, సానుకూల పద్ధతిలో కార్మికుల న్యాయ్యమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్, మురళి లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



## రాయికల్ లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 31

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంప ఆనందం, కార్యదర్శి పిప్పర్ గంగాధర్, మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి సప్న, కోశాధికారి అయిత మాధవి తోపాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏది ప్రజాస్వామ్య%శీ% .. ఏది ప్రజాపాలన?

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 31



పల్లెలే దేశ ప్రగతికి పట్టు కొమ్మలు అంటారు,సంవత్సర కాలం గడిచిపిపోయిన అపట్టు కొమ్మకు నిట్టాడు ఏది మా ఓటు ద్వారా ఎమ్మెల్యే లను ఇచ్చి రాష్ట్రాన్ని ఎలుకొమ్మన్నాము, ఎంపీ లను ఇచ్చి దేశాన్ని ఎలుకొమ్మన్నాము మీ సంబురం మీకే ఉంది. మిమ్ములని రాజులను చేసిన పల్లె ఈరోజు దినదిన గండగా రోజులను లెక్క పెడుతుంది. నిత్యం ఆ డ్రైనేజి పక్కన నడుస్తుంటే తెలుసుంది మీ ప్రత్యేక పాలనా ఎంత కంపు కొడుతుందో. రాత్రిపూట వెలగని ఆ వీది లైటును చూస్తేనే అర్ధం అవుతుంది మీ ప్రత్యేక ప్రజా పాలన ఎంత గుడ్డిదో. ఏదైనా సమస్య వస్తే పల్లెకు పెద్ద దిక్కు లేక సమస్య చెప్పుకోవడానికి తొక్కరాని గడప తొక్కినప్పుడు అనిపిస్తుంది పెద్ద దిక్కు లేని పల్లెలో మీ ప్రజాపాలన పీతిరి గద్దల పాలైనట్టు, నిండు ముత్యఐదువు లాంటి నాపల్లె నేడు మీ ప్రజాపాలనలో ముండబోసినట్టు ఉంది. సంవత్సర కాలంగా ప్రజా ప్రతినిధులు పలు గ్రామాలకు పరామర్శ లకు వచ్చిపోవుడే తప్ప, ఒక్క అభివృద్ధి పనికి కొబ్బరికాయ కొట్టిన దాఖలాలు లేవాయే మీప్రజపాలనల లో. నాడు ఓ మహా కవి రాసినట్టు ఢిల్లీ కోటకు ఓటులు లేని సీట్లు ఉన్నాయట చూచి వద్దమా అన్నట్టు. నేడు ప్రజల ఓటుతో తమ గ్రామ సర్పంచిని ఎన్నుకునే ప్రక్రియను ఆలస్యం చేస్తూ, తమ పార్టీ పెత్తన్నాన్ని చాటు కోవాడనికి, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, కమిటీల పేరిట పార్టీ కార్యకర్తలను కుర్చీలల్లా కూర్చోబెట్టి గ్రామ సభలాంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను అవహేళన చేస్తున్నారు. చట్ట సభల్లో కాళీ ఐన సీట్లు భర్తీ కోసం కొన్ని రోజుల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహిస్తూ, నిండు కుండల్ల చట్ట సభలు నిగనిగలాడు తుంటే, నిండా ముండ బోసినట్టు గ్రామ పంచాయితీ లు ఉన్నాయి. తమ నాయకుడిని ఎన్నుకునే ప్రక్రియకు ప్రజలను దూరం చేస్తూ, పార్టీ కార్యకర్తలకు అధికారాలు కట్టబెట్టడం అంటే దీన్ని ప్రజాస్వామ్యం అంటారా?



## భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో విజేతలకు బహుమతులు

వార్త మిర్రర్ రాయికల్ తిరుమల శంకర్) జనవరి 31జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు నేడు భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష ఫిజికల్ సైన్స్ ఫోరం రాయికల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షలో ఏ.హర్షవర్ధన్ బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ మొదటి స్థానాన్ని, జి.అక్షయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ రెండవ స్థానాన్ని, బి. హార్థిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూట పెల్లి మూడవ స్థానాన్ని పొందినారు. విజేతలకు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మరియు హెచ్.ఎం లు కే శ్రీనివాస్ మరియు బి రమేష్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థులలో ఉన్న శక్తి సామర్థ్యాలు బయటికి వచ్చి మరింత మెరుగుపడతాయని, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని విద్యార్థులను అభినందించారు. ఇట్టి పరీక్షను నిర్వహించిన ఫిజికల్ సైన్స్ ఫోరం రాయికల్ మండల శాఖను, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులందరినీ వక్తలు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ముక్కెర శేఖర్, చిలువేరు విజయ్, సిహెచ్ మల్లేశం, పొన్నం రమేష్, బొల్లె చిన్నయ్య, ఏ జీవన్ రెడ్డి, వేముగంటి గిరిధర్, పద్మ, రవీందర్, శంకరయ్య, నరేష్, రమేష్, స్వామి, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ల వయోపరిమితి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### -తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ ప్రొ. గడ్డం మల్లేశం, ప్రెసిడెంట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 31... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితి అరవై సంవత్సరాల నుండి అరవైఐదు సంవత్సరాలకు పెంచడాన్ని "తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్" స్వాగతిస్తున్నట్లు టౌటా అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం తెలిపారు.ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ల బృందం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌటా అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.మల్లేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపారు.అధ్యాపకుల వయోపరిమితి పెంచడం వల్ల సీనియర్ ప్రొఫెసర్స్ లను పరిశోధన విభాగంలోనూ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చని తెలిపారు, నేషనల్, ఇంటర్నేషనల్ లెవెల్ లో మంచి ర్యాంకింగ్ పొందవచ్చు అని తెలిపారు. అధ్యాపకుల వయో పరిమితి పెంచిన విధంగా యూనివర్సిటీలో ఖాళీలను కూడా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోనీ అన్ని యూనివర్సిటీలో డెభై ఐదు శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ,ప్రస్తుతం ఇరవై ఐదు శాతం మాత్రమే పనిచేస్తున్నారన్నారు. యూనివర్సిటీల్లో సుమారుగా పదకొండు వందల మంది ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని,వారికి



ఉద్యోగ భద్రతను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌట జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ సి.హెచ్ శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు,,ప్రొఫెసర్ మంగు, ప్రొఫెసర్,,ట్రెజరర్ఎన్.నరసింహులు,ప్రో. సరస్వతమ్మ, ప్రొఫెసర్ జె.వెంకటేశ్వర్లు,ప్రొఫెసర్ షరీఫుద్దీన్,ప్రొఫెసర్ ఎం.వి రమణారావు,ప్రొఫెసర్ పి.సతీష్ కుమార్,ప్రొఫెసర్ ఈ. విద్యాసాగర్,ప్రొఫెసర్ సరితా రాజేందర్,ప్రొఫెసర్ సంకే నరసింహులుపాల్గొన్నారు.

## వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు, వ్యవసాయ ,విద్యా ,వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 31:- (వార్త మిర్రర్)వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రాధాన్యత రంగాలకు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఉండాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సిపి ఏం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అమలులో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరంలోనే 6 గ్యారంటీలకు సరిపోను నిధుల కేటాయించాకుండ ఆ పథకాలు నీరు గార్చారని ఆరోపించారు. పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. ఋణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపు మాపు అంటూ ఊరికో కోడి, ఇంటికో ఈక అన్న చందంగా మండలంలో ఒక గ్రామానికి ఇస్తూ కాలయాపన చేస్తున్నారనీ ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు 12,000 రూపాయలు, మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర విభజన చట్టం కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు సంవత్సరం పూర్తయినా ఎన్నికలు నిర్వహించలేదని, స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఉన్నాయని, ఎన్నికలు



జరిగితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి. మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, సిఐటియు సిపిఎం ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిఐటీయు పట్టణ కార్యదర్శి టి.రామ్మూర్తిటీ, కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెమిడాల పరశురాములు, సిహెచ్. వేంకన్నలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల ఆందోళనబాట

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 31మూడు నెలల పెండింగ్ వేతనాలు, పే స్కేల్ అమలు ఇతర డిమాండ్ల కోసం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఈనెల 29న జిల్లావ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవోలకు వినతి పత్రాలు సమర్పించారు. ఫిబ్రవరి 1న పెన్ డౌన్, షట్ డౌన్ మరియు 12 వరకు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 2023 మార్చి 18న గత ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసి ఉపాధిహామీ ఉద్యోగులను విస్మరించిందని వాపోయారు. అప్పటినుండి ఉద్యోగులు ఆందోళనలు చేస్తుండగా కాంగ్రెస్ బాసటగా నిలిచిందని, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నుండి సమ్మె చేపట్టాలని భావించినప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు నేపథ్యంలో విధులు నిర్వహిస్తూనే నిరసన తెలుపాలని నిర్ణయించినట్లు జేఏసీ ఉద్యోగులు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఉపాధిహామీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దివ్య, టెక్నికల్ అసిస్టెంట్లు విజయ్ కుమార్, వీణారాణి, కంప్యూటర్ ఆపరేటర్లు చిలుముల వేణు, అమర్, సహాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ

### - ముఖ్యఅతిథిగా..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

కల్వకుర్తి ఆమనగల్ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆమనగల్ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలోశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు శ్రీ రేణుకా ఎల్లమ్మ,శ్రీ మైసమ్మ,నవగ్రహలు మరియు కౌండిన్య మహర్షి వార్ల కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించండం జరిగింది.ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూపబ్బతి ఆంజనేయస్వామి ఆశీర్వాదాలతో అందరు సుఖ సుఖ సంతోషాల తో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ సందర్భంగా కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూకాటమయ్య గుట్ట పైకి ఐక్యత ఫౌండేషన్ ద్వారా 280 మీ. సి.సి రోడ్డు(10 లక్షలతో)నిర్మాణం చేసి పూర్తి దేవాలయ అభివృద్ధి తోడ్పాటును అందించిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...TASK- C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారితో పాటుటిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,దేవాలయ కమిటీ చైర్మన్ చుక్క అల్లాజీ గౌడ్,సెక్రటరీ గంగా రవీందర్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు వెంకటయ్య గౌడ్,సతీష్ గౌడ్,సురేష్ గౌడ్ లతో పాటు కాంగ్రెస్ మాజీ



మండల అధ్యక్షులు మండ్లి రాములు,సినీయర్ నాయకులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి, గుజ్జల మహేశ్,జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,జనరల్ సెక్రటరీ అభినవ్ రెడ్డి,మల్లేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,మైసయ్య,యువజన నాయలు భరత్ గౌడ్,రాజేందర్ నాయక్ లు మరియు దేవాలయ కమిటీ సభ్యులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు.. ఉన్నత పురస్కారంలి

### - డాక్టర్ నరసింహ కి ఘనసన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 31

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉబ్బు నరసింహ కి నల్లగొండ జిల్లా స్థాయి ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు దక్కాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదగా ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు అందుకున్నారు, వైద్యవృత్తిలో ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్న డాక్టర్ నరసింహ కి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ దేవేందర్, ఆరుట్ల లింగస్వామి, శాలువా తో పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బోయ రాము, బోయ లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి,కత్తుల రవి, ఆరుట్ల నరేష్, ఊదరి నరసింహ,ఉదరి మహేష్,ఆరుట్ల నరేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, ఉదరి శ్రీనివాస్,బోదుల లింగస్వామి,ఉదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు..



## ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాస్ కు డాక్టరేట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30: ప్రముఖ పారిశ్రామికవేత్త పీఆర్ శ్రీనివాసనక్కు యునైటెడ్ థియోలాజికల్ రీసర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ లభించిం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో నిష్ణాతులను గుర్తించి వర్సిటీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తోంది. ఇందులో భాగంగానే ఎంటర్ప్రెన్యూర్షి సృజనాత్మక రంగాల్లో విశేష సేవలందించడంతో పాటు సమాజ పురోభివృద్ధిని నడిపించే ఆవిష్కరణలు, సహకారం, అవకాశాలను సృష్టించడంలో చేస్తున్న సేవలు, కృషిని, ఈ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మధుసూదన్రావు, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దీపక్ ఫ్రాన్సిస్ చేతుల మీదుగా శ్రీనివాసన్ ఈ పట్టాను స్వీకరించా సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



## భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 31చౌటుప్పల్ మండల,మున్సిపల్ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులకు కైరం కొండ అశోక్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనంతరం కార్యకర్తలు ఉద్దేశించి రేపు జరగబోయే టీచర్ ఎమ్మెల్సీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి ఆర్ గ్యారంటీలు అమలు కానీ విషయాలను కార్యకర్తలకు తెలియజేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త గ్రామపంచాయతీలో మున్సిపల్ లో పోటీ చేసే విధంగా ఉండాలని ఎప్పుడూ ఎలక్షన్స్ వచ్చిన ప్రతి కార్యకర్త ముందుండి అభ్యర్థులను గెలిపించుకునే దాంట్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేసే విధంగా ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్,రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకుర్ల జంగయ్య గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, కాయితి రమేష్ గౌడ్,శాగా చంద్రశేఖర్ రెడ్డి, మనం ధనుంజయ,తడక సురేఖ, గోశిక నీరజ, ఉబ్బు బుచ్చయ్య, అమృత దశరథ, కుర్రోడు రవీందర్, మునుగాల రాజశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాస్ పేట గౌతమ్, రాపోలు సోమశేఖర్,అంజయ్య, పి శ్రీనివాసరెడ్డి, సృజన్ కుమార్,వినయ్ రెడ్డి, పాల్గొన్నారు..



## ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సమావేశనికి తరలి వెళ్లిన...ఎమ్మార్పీఎస్ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి31

ఫిబ్రవరి 7వ హైదరాబాద్ జరిగే లక్ష డప్పులు వేలాది గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశం భువనగిరిలో నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి నాయకత్వంలో సుమారు 100 ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు చౌటుప్పల్ మండలం నుంచి తరలి వెళ్లడం జరిగింది.ఎమ్మార్పీఎస్ సమావేశానికి తరలి వెళ్తున్న వాహనాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,జెండా ఊపిడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ, సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, ఉదరి వెంకటేష్ మహాజన్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మాదిగ, మాదిగ జర్నలిస్టుపోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి మాదిగ, కళాకారుల సంఘం మండల సహాయ కార్యదర్శి బర్రే సుధాకమాదిగర్ మాదిగ,ఉదరి నర్సింహా,బొడ్డు పరమేష్ మాదిగ, ఎర్రగుంట వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు..



## పశుగణన సమాచారాన్ని ఫిబ్రవరి నెలలోపు పూర్తి చేయాలి

మిర్యాలగూడ జనవరి 31:- (వార్త మిర్రర్) పశుగణనకు సంబంధించిన కార్యక్రమం ఫిబ్రవరి ఆఖరుకల్లా పూర్తి చేయాలని నల్లగొండ పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ విశ్వేశ్వరరావు, సహాయ సంచాలకులు, మిర్యాలగూడ పశువైద్యశాల వైద్యాధికారి డాక్టర్ శంకర్ రావు కోరారు. శుక్రవారం స్థానిక పశువైద్యశాల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పశుగణన కార్యక్రమం 5 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని రైతులందరూ దీనికి సంబంధించిన వివరాలు పశువుల సమాచారం పశువు గణన అధికారులకు అందజేయాలన్నారు. ఫిబ్రవరి నెలలో కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. ఇప్పటివరకు మిర్యాలగూడ మండలంలో 6,450 ఇండ్ల సమాచారాన్ని ఆన్లైన్ చేశామన్నారు కార్యక్రమంలో ఆలగడప, కొండ్రపోల్, దామరచర్ల, వేములపల్లి, అడవిదేవులపల్లి, తుంగపాడు పశు వైద్యాధికారులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, డాక్టర్ స్వప్న, డాక్టర్ సందీప్ కుమార్ డాక్టర్ అశోక్, డాక్టర్ మేఘ్యులనాయక్, డాక్టర్ సి.జ్ఞానేశ్వర్ ప్రసాద్, వీఎల్ఓ ఎండి.నజీర్, భాగ్యలక్ష్మి, జేవిఓలు ఎండి.జానీపాషా, కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్లు డి నాగరాజు, కృష్ణ, అసీం హుస్సేన్, వేణు, శ్రీకాంత్, శుభాన, గోపాలమిత్రలు ప్రభాకర్ అశోక్ పాల్గొన్నారు



## ఎంపీడీవో కు వినతి పత్రం

సంస్థాన్ నారాయణపురం: జనవరి 31:( వార్త మిర్రర్)సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుడిమల్కాపురం ,రాచకొండ, కడియల బావి తండ, తుంబాయి తండా, వెంకం బావి తండ,గ్రామపంచాయతీలను కలిపి నూతన ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీవో వినోద్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మాధవ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ బాలు నాయక్, మండల నాయకుడు గోవర్ధన్ నాయక్, ఎస్టీషియల్ అధ్యక్షుడు కరంటోత్ రమేష్ నాయక్, మండల్ నాయకుడు రవీందర్ నాయక్, ప్రజ్ఞ నాయక్,లచ్చునాయక్, నాగరాజు, కే శీను నాయక్, మోతియా నాయక్ ,రాజు నాయక్, గన్ననాయక్ ,సిద్ధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ లో ఘనంగా నిర్వహించిన టి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన వేడుక

### పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) అభిమానులు.

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)

శుక్రవారం రోజు చండూర్ మండల కేంద్రంలో మండలంలోని పుల్లెంల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి -మురళి మనోహర్ రెడ్డి గార్ల కుమారుడు బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి) జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు దర్వేశిపురంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. చండూర్ మండల కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వెంకట్రాంరెడ్డి పాల్గొని కేకు కటింగ్ చేశారు. అనంతరం టి ఆర్ ఫౌండేషన్సహకారంతో అందించిన 2 పాటలను వెంకట్ రామ్ రెడ్డి (రామ్ రెడ్డి) చేతుల మీదగా విడుదల చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయన మిత్రుల సహకారంతో అమ్మ నాన్న అనాథ ఆశ్రమములో సుమారు 600మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమము మరియు చెరువుగట్టులోని ఆయున్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ నాపైన ఇంత అభిమానంతో, ఇంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.నన్ను కన్నా ఈ నేలకు నేను రుణపడి ఉన్నాను, ఈ ప్రాంత అభివృద్ధి కావాలి,



చేయాలనీ ఎల్లళ్ళు దాటి సేవ చేయాలనే కాంక్షతో వచ్చాను అని ఏ రాజకీయాలతో, పదవులతో సంబంధం లేదు పుట్టిన నేలకు సేవ చేయడమే నాముందున్న కార్యం అని తెలిపారు. ఈ కార్యక్రమములో వరకాంతం రాజేష్ రెడ్డి, గోపిడి నర్సిరెడ్డి, బొడ్డు సతీష్, నకిరేకంటి లింగస్వామి,పిన్నింటి వెంకట్ రెడ్డి, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్ రెడ్డి,ఇరిగి రామకృష్ణ,పెసర్ల హరీష్, ఉయ్యాలా సత్యనారాయణ, ముక్కముల రాజు, గుండెబోయిన దిలీప్, ముక్కముల సైదులు, ఇరిగి శివ, పోలె సురేష్, పాలకూరి దశరథ తదితరులు పాల్గొన్నారు.



## అగ్రికల్చర్ కాలనీ లో 30 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### రోడ్ల నిర్మాణానికి కృషి కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్, 31 జనవరిఅగ్రికల్చర్ కాలనీలో రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. కాలనీలో 10 లక్షల 50 వేల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, అర్బన్ బయోడైవర్సరీ ద్వారా 20 లక్షల రూపాయలతో పార్కు నిర్మాణం, బోరు మోటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాలనీ అతి పెద్దది అయి నందున రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, జగత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి , పిఎల్ఎన్ శర్మ, రాము, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి , శేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి , మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉన్నత విద్య తీరుకు నిరసనగా నేడు ఇందిరా పార్క్ నుండి ప్రభుత్వ తీరుకు మహా నిరసన ర్యాలీ

### రాష్ట్ర ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల ప్రతినిధి తెడ్ల ధనుంజయ.

మిర్యాలగూడ ,జనవరి 31:- (వార్త మిర్రర్)



రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్ధకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసనగా ఫిబ్రవరి ఒకటిన రాష్ట్ర రాజధానిలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధి తెడ్ల ధనుంజయ కోరారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఫీజు బకాయిల గురించి ప్రభుత్వ పెద్దలతో సం ప్రదిస్తూ, నాయకులను, అధికారులకు పలు రకాలుగా విన్న వించిన ఫలితం లేకపోయిందని కళాశాలల బంద్ ప్రకటించి నిరసన వ్యక్తం చేసిన తరుణంలో ప్రభుత్వ అధికారుల సూచన మేరకు ఉపముఖ్యమంత్రి హామీ మేరకు ప్రకటించిన బందును ఉపసంహరించుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి డిసెంబర్ 20 , 2024 లోపు ఫీజు బకాయిలు అందరికీ చెల్లిస్తానని, ఏ కళాశాలను కూడా వదలకుండా ఇస్తామని హామీ ఇచ్చారని ఆ వాగ్దానం నేటి వరకు అమలు కాలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు దిక్కుతోచని పరిస్థితిలో కళాశాలలు నిర్వహించలేక చతికిలబడుతున్న ప్రభుత్వం కనికరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫీజు బకాయిలను ఇచ్చి ఇవ్వనట్టుగా కేవలం 25శాతం యాజమాన్యాలకి ఐదు శాతం ఫీజులు చెల్లించి 75 శాతం యాజమాన్యాలకి ఏమి చెల్లించకుండా కాలయాపన చేస్తూ అటు విద్యార్థుల భవిష్యత్తును, ఇటు యాజమాన్యాల భవిష్యత్తును అయోమయంలో ఉంచి ఉన్నత విద్య మనుగడను ప్రశ్నార్ధకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపును అందరూ స్పందించి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.



## డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు నడిపి ప్రమాదాలను నిలువరించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరస్వామి

మిర్యాలగూడ , జనవరి 31:-( వార్త మిర్రర్) డ్రైవర్లు ఏకాగ్రతతోనే వాహనాలు నడిపేందుకు కృషి చేయాలని ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరాస్వామి కోరారు. శుక్రవారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మాసొత్సవాలల్లో తమ పరిధిలోని అన్ని మండలాలు, పట్టణాల్లో లారీ, బస్సు, ఆటో డ్రైవర్లు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో భారీ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో ఎవరూ సెల్ ఫోన్లు మాట్లాడవద్దని, మద్యం సేవించ వద్దని ఆయన తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో రిక్షా డ్రైవర్లకు కార్నర్ మీటింగులు నిర్వహించి అవగాహన కల్పించామని టూ టౌన్ పోలీసు ఇన్స్పెక్టర్ పి. నాగార్జున అన్నారు. సమావేశంలో సుమారు 250 మంది డ్రైవర్లు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎస్కే చాంద్ పాషా పాల్గొన్నారు.



## మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి... తేళ్ల శ్రవణ్ కుమార్

సికింద్రాబాద్ వార్త మిర్రర్ జనవరి 31... మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్ కుమార్ పలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. సమృద్ధి మహిళా మండలి తొలి సమావేశాన్ని బౌద్ధనగర్ శు క్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలి అధ్యక్షురాలు శామల రమణి, ఉపాధ్యక్షురాలు బండారు శైలజ, సభ్యులు పాల్గొన్నారు.



## మెప్మా స్త్రీ నిధి రుణాల రికవరీలను వంద శాతం పూర్తి చేయాలి మున్సిపల్ కమిషనర్ యూసఫ్

మిర్యాలగూడ జనవరి 31:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీలో పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా) ఆధ్వర్యంలో స్త్రీ నిధి రుణాల రికవరీ వంద శాతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ కోరారు. మునిసిపల్ మీటింగ్ హాలులో శుక్రవారం మెప్మా ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్స్ సమావేశం నిర్వహించారు. స్లం లెవెల్ ఫెడరేషన్(ఎస్-ఎల్ఎఫ్) వారిగా కొత్త సంఘాలు ఏర్పాటు చేయడం, స్త్రీనిది రికవరి, నల్లగొండలో జరిగే సరాస్ ఎగ్జిబిషన్ మీద సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూ కొత్త సంఘాల ఏర్పాటు అతి త్వరలో చేయాలని, ప్రస్తుతం మిర్యాలగూడ మునిసిపాలిటీలో రికవరీ 59% ఉందనీ రికవరీ పర్సంటేజ్ ను ఫిబ్రవరి 15 లోపు 100 శాతం స్త్రీనిధి రికవరీ చేయాలని, జరగని యడల తగు చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పారూ. సమావేశంలో మేప్మా టిఎంసి పి.బక్కయ్య సీఓలు వెంకటేశ్వర్లు, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్, మల్లేశ్వరి, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



## శ్రీను మండి ప్యాలెస్ హొటల్ ప్రారంభించిన - బత్తుల విప్లవ కుమార్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 31

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్లు నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీనివాస్ మండి ప్యాలస్ హొటల్ ని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం యజమాని ఉష్కాగుల శ్రీనివాస్ ని శాలువతో సన్మానించి హొటల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కస్టమర్లను ఆకట్టు కోలన్నారు. యువత స్వయం ఉపాధితో వ్యాపారం చేసుకుంటూ అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తోర్పునూరు రవి గౌడ్,సందగళ్ళ సతీష్, ఉష్కాగుల శ్రీను, రంగ సతీష్,కునూరు శ్రీకాంత్ చీర్ల శేఖర్, భీమగోని గణేష్, రాజేష్, చెరుకు రాజు, పారకుర్ల మహేష్ నల్ల బాలరాజు, శ్రావణ్, పగిల శివ ,తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రప్రభుత్వం వాసవి మాత
## ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

దేవరకొండ జనవరి 31 వార్త మిర్రర్ :::::



ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆర్యవైశ్య సంగం సాంస్కృతిక కార్యదర్శి నీల సంజీవ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.



## ఘనంగా శ్రీ సాయిరాం ఆప్టికల్స్ ప్రారంభోత్సవం

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ :ఆమనగల్ పట్టణ కేంద్రంలో. సాయిరాం మెడికల్ పాపిశెట్టి శ్వేత రాము ఈరోజు నూతనంగా ప్రారంభించిన...శ్రీ సాయిరాం ఆప్టికల్స్ నూతనంగా ప్రారంభోత్సవం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న... ఐక్యత ఫౌండేషన్ చైర్మన్టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శృతిలయ కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,అనిల్ గౌడ్,అభినవ్ రెడ్డి,కొండల్ రెడ్డి,మల్లేష్ నాయక్,కృష్ణ యాదవ్,శేఖర్,శ్రీపతి,శ్రీను,మహేష్,కళ్యాణ్,భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్కెనపల్లి వీరయ్య-ఇందిరా మనవరాలు లాస్య తొట్టెల
## శుభ కార్యక్రమంలో పాల్గొన్న వీరయ్య మిత్రబృందం.





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం మల్లికార్జున్ నగర్ లో మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన అక్కెనపల్లి గిరీష్-కళ్యాణి దంపతుల కూతురు చిన్నారి లాస్య తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ అధినేత సూధం శేఖర్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, మొగిలి లక్ష్మణ్ సాగర్, నేచర్ నివాస్ డెవలపర్స్ ఎంప్లాయిస్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, రమేష్ చారి, చిన్నారి లాస్య తాత అక్కెనపల్లి వీరయ్య, ఇందిర, యూట్యూబ్ స్టార్ అక్కెనపల్లి వినయ్ కుమార్ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 25 న నిర్వహించే మాల విద్యార్థి గర్జనను విజయవంతం
## చేయాలి: టీఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చినేని వెంకట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 31... ఆర్ట్స్ కాలేజ్ ఉస్మానియా యూనివర్శిటీ లో ఫిబ్రవరి 25న జరగబోయే “ మాల విద్యార్థి యువగర్జన ను విజయవంతం చేయాలని తెలంగాణ మాల సూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినేని వెంకట్ పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఖండించి, ఐక్య పోరాటాలకు షెడ్యూల్డ్ కులాలు ముందుకెళ్ళాలని, వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమానికి యువత మాల విద్యార్థులు, యువకులు తెలంగాణ అన్ని జిల్లాలు యనీవర్శిటీల నుండి తరలిరావాలని కోరారు. ......ఓయూ లో భారీ కేక్ ను కట్ చేసిన తెలంగాణ మాల స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చినేని వెంకట్ మాల స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వెంకట్ చినేని.తెలంగాణ మాల స్టూడెంట్స్ ఫెడరేషన్( టిఎం ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి బాబాసాహెబ్డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భముగా వెంకట్ చినేని ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు వారికి నివాళులు అర్పించారు,అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ ఏసీఈ ఇంజనీరింగ్ అకాడమీ వారి సహకారంతో 132 కిలోల కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా వారు ఏస్ఈ అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్ టీబీవీపీ, వెంకన్న గౌడ్ కాంగ్రెస్,బండి నరేష్, సోమశేఖర,వెంకట్రాములు, సత్యనారాయణ,శీలం అనిత రెడ్డి బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి బి ఎస్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. 1000 మంద వాలంటీర్లు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## కెఎల్ఐ కాలువకు పునర్నిర్మాణం చేపట్టాలి.
### - బిజెపి నాయకులు..పుల్లగూర్ల కృష్ణారెడ్డి

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి అనుకొని పెద్ద కాలువ (మెయిన్ కెనాల్) ఊరికే అనుకోని వెళ్లడం జరుగుతుంది. కెనాల్ మరమ్మతులు (మెయిన్ టెనెన్స్ ) చెయకపోవడం వలన కంపచెట్టు,పిచ్చి మొక్కలు, వెలిసినాయి. వాటి వేర్ల వలన కట్టలోనికి వెళ్లి కట్ట పగుళ్లు వచ్చి ఇదివరకు మా గ్రామంలో కట్ట తెగిపోవడం వల్ల వందల ఎకరాల పంట నష్టం జరగడమే కాకుండా తదుపరి దానిని మరమ్మతు చేయడానికి చాలా సమయం పడుతుంది. దానివల్ల వందల ఎకరాల పంట ఎండిపోవడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని ఈసారైనా ఎండాకాలంలో కాలవ మర్మతులుకు తగు చర్యలు చేపట్టాలని అధికారులకు వినతి పత్రం అందించడం జరిగిందని పుల్ల గూర్ల కృష్ణారెడ్డి తెలియజేశారు.

# విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఆవరోదించాలి

దేవరకొండ, జనవరి 31 వార్త మిర్రర్ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను ఆవ రోదించాలని దేవరకొండ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కెవిఎస్ హరీష్ బాబు అన్నారు,శుక్రవారం పట్టణంలోని ఎస్టీ బాలికల హాస్టల్ ను ఆకస్మతికంగా సందర్శించారు,అనంతరం హాస్టల్లోని క్లాస్ రూములను, డార్మెంటరీ రూములను, వాష్ రూముల పరిసరాలను కలియ తిరిగి హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు, అనంతరం వారు విద్యార్థినిలను హాస్టల్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు,రోజు ఎన్ని గంటలకు అల్పాహారము , టిఫిన్ పెడుతున్నారు, మధ్యాహ్నం భోజనం లో, సాయంత్రం భోజనంలో ఏమేమి ఇస్తున్నారు అని అడిగారు, అనంతరం హెల్త్ విషయమై ఏఎన్ఎం అందుబాటులో ఉంటుందా! అని అడిగారు, విద్యార్థులు వారితో మాట్లాడుతూ రోజు మధ్యాహ్న భోజనంలో పప్పు పెడుతున్నారని వారి దృష్టికి తేవడంతో డే బై డే మార్చి కూరగాయలు పెట్టాలని వార్డెన్ కు సూచించారు,అలాగే ఎవరు కూడా హాస్టల్లో ర్యాగింగ్ కు పాల్పడవద్దని విద్యార్థులకు తెలిపారు, సెలవు రోజులలో తల్లిదండ్రులకు ఇంటి వద్ద పనిలో సహకారం అందించాలని తెలిపారు, మీకు ఎలాంటి సమస్య వచ్చిన దేవరకొండ కోర్టు నందు న్యాయ సేవ సంస్థకు ఫిర్యాదు చేయవచ్చునని లేదా పోస్టు ద్వారా కూడా సమాచారం తెలుపవచ్చని విద్యార్థులకు తెలిపారు, తమను ఎవరైనా ఇబ్బంది పెడితే 108, 188 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, చిన్న వయసులోనే తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేయాలి అనుకుంటే వారిని ఒప్పించి నచ్చచెప్పి చదువుకోవాలి కానీ ఎలాంటి అగైత్యాలకు పాల్పడవద్దని విద్యార్థులకు సూచించారు, ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల



రూపాయలు ఖర్చు చేసి చదువుపిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు విద్యార్థులకు తెలిపారు, తమకు ఆడుకోవడానికి సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు వారి దృష్టికి తీసుకువెళ్లారు, మీకు ఎలాంటి డౌట్ ఉన్న టీచర్స్ గాని ఫ్రెండ్స్ ద్వారా గాని వాటిని సాల్వ్ చేసుకోవాలి, నేటి సమాజంలో అన్ని రంగాల్లో బాలికలు ముందు వరుసలో ఉన్నారని కష్టపడి చదివితే ఐఏఎస్, ఐపీఎస్ ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు, కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శేఖర్ రెడ్డి, ఏఎన్ఎం సరిత, కోర్టు సిబ్బంది మధు, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

# మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మా ఊరికి రావద్దంటూ కాంగ్రెస్ శ్రేణుల నిరసన

మిర్యాలగూడ(దామరచర్ల), జనవరి 31:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్ప గూడెం గ్రామ శివారులో శుక్రవారం నిరసన చేపట్టారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూనిర్వాసితులకు ఉద్యోగాల కల్పనపై చర్చించేందుకు శుక్రవారం ప్లాంట్ వద్దకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు వస్తున్నాడంటూ సోషల్ మీడియా వేదికగా పార్టీ ప్రచారం చేసింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు, భూ నిర్వాసితులు యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్దునాయక్ ఆధ్వర్యంలో తాళ్ల వీరప్పగూడెం గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని ప్లకార్డులు చేతభూని నినాదాలు చేశారు. తమకు అన్యాయం చేసి బిఆర్ఎస్ బినామీలకు పవర్ ప్లాంట్లో ఉద్యోగాలు ఇప్పించిన భాస్కరరావు ఏ ముఖం పెట్టుకొని వస్తావంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిద్దునాయక్ మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు, ఇల్లు కోల్పోయిన మొదలకుంట, కపురతండ, తాళ్ల వీరప్పగూడెం తదితర గ్రామాల నిర్వాసితులకు పదేళ్లు గడుస్తున్నా నేటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. వారికి ఉద్యోగాల కల్పన కోసం దశాబ్ద కాలంలో ఏనాడు భాస్కరరావు ప్రయత్నించిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. ప్లాంట్ లో బినామీ కాంట్రాక్టుల పేరుతో నాయకులకు దోచి పెట్టిన ఘనత భాస్కరరావు ది అన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి భూములు లేకపోయినా టిఆర్ఎస్ నాయకుల పేర్లు నిర్వాసితుల జాబితాలో ఎక్కించి, జాబ్ కార్డులు ఇప్పించిన చరిత్ర భాస్కరరావుదని ఎద్దేవా చేశారు. పదేళ్ల స్థానికుల బాధలు పట్టని భాస్కరరావు ఏ ముఖం పెట్టుకొని మళ్లీ మాయ మాటలు చెప్పేందుకు వస్తున్నామని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా పర్యటనకు వచ్చేందుకు సీనియర్ నాయకుడైన నీకు జ్ఞానం లేదా అంటూ



ప్రశ్నించారు. ప్రభుత్వంలోకి వచ్చి వంద రోజులు దాటకముందే నిర్వాసితులకు 160 మందికి గాను 133 మందికి జాబులు ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేశాడని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్లబొల్లి మాటలు చెప్పేందుకు వస్తే అడ్డుకుంటామన్నారు. ప్రజాధరణ కోల్పోయిన మిమ్మల్ని స్థానిక ఎన్నికల్లో కూడా ఓడించేందుకు ఈ ప్రాంత ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. నిరసన సమాచారం అందుకున్న స్థానిక వాడపల్లి ఎస్ఐ హరికృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడి విరమింపజేశారు. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు దామరచర్ల వరకు వచ్చి వెను తిరిగి వెళ్లిపోయారని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయికింది చిన కోటయ్య, కేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు శివచరణ్ నాయక్, శివ, కిషన్నాయక్, వెంకటేష్, మోహన్రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## ఓయూలో డా.నలిగంటి శరత్ చమార్ రచించిన
## ‘మందల కలవాలిరో మాదిగ -లందల మెరువాలెరో మహాజన’ పాట ఘనంగా ఆవిష్కరణ.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 31 ...ఉస్మానియా ఉద్యమాల ఉప్పెన బహుజన సాంస్కృతిక సమర సేనాని డి.బి.ఎస్.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.నలిగంటి శరత్ చమార్ ఆధ్వర్యంలో ప్రపంచంలో అతి పెద్ద సాంస్కృతిక కార్యక్రమం వెయ్యి గొంతులు -లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతుగా డా. నలిగంటి శరత్ రచించిన ‘మందల కలవాలిరో మాదిగ - లందల మెరువాలెరో మహాజన’ పాట ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బి.నర్సింగ్ రావు,దరువు ఎల్లన్న,ఎపురి సోమన్న, ప్రో.సురేపల్లి సుజాత,బాల లక్ష్మి,వంగపండు ఉషా,మహ్మద్ ఇస్మాయిల్, డా .పసునూరి రవీందర్,డా.వరంగల్ రవి,కోట శ్రీనివాస్,కళా నాయకులు,వాగ్గేయకారులు, సామాజిక ఉద్యమ కారులు,ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు,ఓయూ రీసెర్చ్ స్కాలర్స్,సబ్బండ వర్గాల విద్యార్థుల సమక్షంలోఘనంగా పాటను ఆవిష్కరణను చేయడం జరిగింది.సబ్బండా వర్గాలను ఏకం చేస్తూ ఎస్సి,ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలను ఒక్క తాటి మీదకు తీసుకొచ్చి, ఎస్సి వర్గీకరణ అమలుకు ప్రతీ ఒక్క విద్యార్థినీ, మేధావి, కవులు, గాయకులు, వాగ్గేయ కారులను చైతన్యం చేస్తూ... ప్రతి పల్లె పల్లె డప్పుల దరువుతో వెయ్యి గొంతులు -లక్ష డప్పులతో ఊరు వాడ -ఉస్మానియా దద్దరిల్లేలా ఫిబ్రవరి 7 నా జరగబోయే కార్యక్రమం విజయవంతం చేయాటానికి ప్రత్యేకంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, వాగ్గేయ కారులు, పరిశోదక విద్యార్థులు కలిసి న్యాయ బద్ధమైన హక్కులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ముమ్మాటికీ రాజ్యాంగ బద్ధమైనా ఇంకా అడ్డుకోవడం అనేది



బాబా సాహెబ్ సిద్ధాంతానికి, రాజ్యాంగ స్ఫూర్తికీ వ్యతిరేకం. అన్నదమ్ముల వలే మన వాటా మనం పంచుకుందాం అనే సారాంశం ఈ పాటలో ఉంది అని డా.నలిగంటి శరత్ చమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘాల నాయకులుజంగిలి దర్శన్,కొమ్ము శేఖర్,వలిగొండ నర్సింహ,సోమ శేఖర్ మాదిగ,కంచర్ల బద్రి, పల్లెర్ల సుధాకర్,కాసర్ల మధు,సుమంత్, నాని,ప్రశాంత్ చిన్న, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో తెలుగుదేశం
## పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి ..వల్లారపు శ్రీనివాస్.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 31... తెలుగుదేశం పార్టీ సీతాఫల్మండీ డివిజన్ మాజీ అధ్యక్షులు జీ.వి. కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు బౌద్ధనగర్ లోని తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ నివాసంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకున్నారు.చేరిన వారిలో రాచకట్ల హరితేజ,దగుల్ల అరవింద్,సంద్రీ రాహుల్, ప్రకాష్, పులిపాటి గణేష్, సత్యవాడ శ్రీహరి, అయ్యప్ప, జాలా రాజశేఖర్, బొమ్మకంటి సందీప్ కుమార్,కే నాగేంద్ర, గోపి వంశీ,గోపి శ్రీకాంత్, జాతరకొండ అనీల్ కుమార్, సన్ని గణేష్, ఎం. అనీల్ తోపాటు మరి కొందరు తెదేపాలో చేరారు.ఈసందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కి ఆకర్షితులై యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.చంద్రబాబు ఎప్పటికి కోరుకొనేది ఒకటేనని, రెండు తెలుగు రాష్ట్రాలు భారతదేశం అభివృద్ధిలో ముందుండాలనేది అయన చిరకాల కోరిక అన్నారు.ప్రపంచదేశాల్లో తెలుగువారి ఘనకీర్తిని చాటేలా యువత ముందుకి సాగలాన్నారు వల్లారపు శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవి రాజు, శేషిరేఖ, బండి మురళి, చంద్రమోహన్, నాయుడు, పుప్పాల విజయ్, టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ బీసీ సంఘం
## కార్యదర్శిగా నియమితులైన మణికంఠకు ఘన సన్మానం

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్:జాతీయ బీ.సి సంఘం అధ్యక్షుడు. ఎంపీ శ్రీ ఆర్.కృష్ణయ్య ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీ.సి సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియమించిన చెరుకు మణికంఠ ను అమనగల్ పట్టణంలో పలువురు నాయకులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తి బాలస్వామి,మహేష్ నేత,వరికుప్పల గణేష్,లండం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాణికేశ్వరి నగర్ దర్గా ఉర్సు
## వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 31... మాణికేశ్వరీ నగర్ బస్తీలో దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా, ఎండి.ముజీద్, ఎండి. ఫయాక్, ఎండి అబ్దుల్, నబీ తదితరులు పాల్గొన్నారు.





## కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ ప్రారంభించిన-కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సిపిఎం పార్టీ కార్యాలయం ప్రక్కన సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సూరపల్లి ప్రతాప్ మేనేజర్ గా నూతనంగా కీర్తన గోల్డెన్ ఫైనాన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల నాయకులు ఎనుముల శంకర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు అనంతరం ప్రారంభికులను శాలువాతో సత్కరించిన కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్ నిర్వాహకులు



## జనతా టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన -బిఆర్ఎస్ నేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నివాసంలో జనతా టివి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ వార్తల సేకరణలో జనంతో మమేకమై ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ఆ సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేస్తున్న జనతా టీవీ కి మద్దతుగా ఉండాలని అన్నారు, వ్యాపారం కోసం కాదు వ్యవస్థలో మార్పు కోసం చేస్తున్న జనతా టీవీ పోరాటానికి అందరు మద్దతుగా ఉండాలని కోరారు

## మిర్యాలగూడలో యువకుడిపై కత్తితో దాడి



మిర్యాలగూడ , జనవరి:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని కోర్టు సముదాయం ముందు శుక్రవారం నలుగూరు వ్యక్తులు ఒక యువకుడి అల్లం మహేష్ పై కత్తితో దాడి చేశారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన మహేష్ అదే గ్రామానికి చెందిన మంద మహేష్, మంద శేఖర్ ల తాత వద్ద పొలం కొన్నారు. పొలం విక్రయించి మిర్యాలగూడకు వచ్చి ఉంటున్నారు. తాత అమ్మిన భూమి తిరిగి మాకు ఇవ్వాలని మంద మహేష్, మంద శేఖర్ లు గతంలో గొడవ పడ్డారు. కేసు నమోదు చేశారూ. కోర్టులో కేసు నడుస్తూనే ఉంది. డాక్యుమెంట్స్ పోలీసులకు చూపారూ. అయినా కోపంతో మళ్ళీ అల్లం మహేష్ పై కత్తితో దాడి చేయగా కోర్టు సముదాయంలోకి పరుగులు తీశాడు. ఒన్ టౌన్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తిరుమల తరహాలో యాదగిరిగుట్ట అభివృద్ధి.. త్వరలోనే బోర్డు నియామకం.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డును అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. యాదాద్రి గుట్ట పవిత్రత కాపాడేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పన చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశించింది. యాదాద్రిని తెలంగాణ ఇలవేల్పుగా తీర్చిదిద్దాలని ఆదేశాలు జారీ చేసింది, త్వరలోనే బోర్డు నియామకం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

# ఏకుల రఘురాం పదవి విరమణలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

### విద్యార్థుల వ్యక్తిగత సామాజిక జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



దేవరకొండ జనవరి 31 వార్త మిర్రర్ దేవరకొండ మండల పరిధిలోని కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకుల రఘురాం పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ సుమారు ముప్పై నాలుగు సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత



ఎదుగుదల,అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు.ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు.గొప్ప ఉపాధ్యాయుడు కేవలం సబ్జెక్టులను బోధించడమే కాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ప్రధానపాత్ర పోషిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పీ ఏ సీ ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,గురుకుల ఆర్.సి.ఓ. బలరాం నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి

### పాలకూరి రవి గౌడ్

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి...



నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి...

భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ని ఓల్డ్ పూర్ లేడీ అని అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ డిమాండ్ చేశారు ..కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి కూడా గిరిజన ఆదివాసి వ్యతిరేక పార్టీ అని భారత మొదటి మహిళా ఒక రాష్ట్రపతినీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని, రాష్ట్రపతి ఎలక్షన్స్ లో కూడా ఒక ఆదివాసి మహిళ పోటీ చేసినప్పుడు ఓడిపోతాం అని తెలిసి కూడా పోటీలో దింపి ఆదివాసి సమాజాన్ని అవమానించడం జరిగింది అని అన్నారు. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి ఇష్టం లేదు అని అందుకే అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారు అని అన్నారువెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఆని అన్నారు.



## భువనగిరి పట్టణ కేంద్రంలో వారాహి సర్వీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి పట్టణంలో కిసాన్ నగర్ లోచుక్కల రాము నూతనంగా ఏర్పాటుచేసిన వారాహి సర్వీస్ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రారంభించారు, వారాహి సర్వీసెస్ నిర్వాహకులు,చుక్కల రాము మాట్లాడుతూ తాను ప్రారంభించిన వారాహి సర్వీస్ కార్యాలయం ప్రారంభానికి విచ్చేసిన గౌరవ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారాహి సర్వీస్ వ్యాపారం అంచలంచలుగా అభివృద్ధి చెందాలని, కోరారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథులు యాదాద్రి జిల్లా శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేష్, నక్కల చిరంజీవి,కదారి వెంకటేష్,మర్రి పాండు,బత్క అశోక్ యాదవ్,హరికిషన్ గౌడ్,హిరకార్ నాగరాజు కదారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు





## అక్షయ ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట జనవరి 31 వార్త మిర్రర్ :

చందంపేట మండలం పోలేపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి షాపును ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని నీలం ఆంజనేయులు యాదవ్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ షిరాజ్ ఖాన్, టీపీసీసీ సభ్యులు దూదిపాల వేణుందర్ రెడ్డి, నేరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి, మాజీ పీ.ఏ.సీ.ఎస్ చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, గిరి యాదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి, మాజీ సర్పంచ్ పాప నాయక్, ఇప్ప సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లోకసాని పద్మారెడ్డి, కుంభం నిరంజన్ గౌడ్, కుంభం సతీష్, కుంభం రామకృష్ణ, యువజన నాయకులు బాబురాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ రోజు వినియోగదారులకు గుడ్‌న్యూస్.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర

ప్రతి నెలా ఒకటో తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరల్లో మార్పు ఉంటుంది. దీని నుండి %జచీ+ ,ాచీ+% ధరలు నిర్ణయిస్తుంటాయి. దేశ సాధారణ బడ్జెట్‌కు ముందు సామాన్య ప్రజలకు చాలా శుభవార్త అందింది. ఫిబ్రవరి 1వ తేదీన తెల్లవారుజామున..ప్రతి నెల 1వ తేదీ రాగానే గ్యాస్ సిలిండర్ ధరల్లో ధరలు మారుతుంటాయి. ఆయిల్ కంపెనీలు సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి. అలాగే ఫిబ్రవరి 1వ తేదీన కూడా గ్యాస్ సిలిండర ధరలను సవరించాయి. భారతదేశంలో, చమురు మార్కెటింగ్ కంపెనీలు 14 కిలోల దేశీయ, 19 కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలను నిర్ణయిస్తాయి. ప్రతి నెలా ఒకటో తేదీన ఎల్‌పిజి సిలిండర్ ధరల్లో మార్పు ఉంటుంది. దీని నుండి , ధరలు నిర్ణయిస్తుంటాయి. దేశ సాధారణ బడ్జెట్‌కు ముందు సామాన్య ప్రజలకు చాలా శుభవార్త అందింది. ఫిబ్రవరి 1వ తేదీన తెల్లవారుజామున ప్రభుత్వ చమురు మార్కెట్ కంపెనీలు సిలిండర్ ధరలను మరోసారి తగ్గించాయి. అదే సమయంలో లు, ఇంధనం ధరను భారీగా పెంచాయి. దీని కారణంగా విమాన ప్రయాణం ఖరీదైనది కావచ్చు. ఎల్‌పీజీ సిలిండర్, కొత్త ధరలు ఈ రోజు నుండి అంటే ఫిబ్రవరి 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి.



## బడ్జెట్‌పై కోటి ఆశలు.. పేద, మధ్యతరగతి వారిని నిర్మలమ్మ కరుణించేనా.?

2025 ాఖుతీశ్రీఖువవత్ ా×ఎజు%: మరికాసేపట్లో ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఉదయం 11గంటలకు పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు నిర్మలా సీతారామన్. రూ.10లక్షల వరకు పన్ను మినహాయింపు వేతనజీవులు కోరుతుండగా.? యువత, మహిళల కోసం ఎలాంటి పథకాలు ప్రకటించబోతున్నారు? వ్యవసాయరంగం, రైతులపై ఎలాంటి వరాలు ఉండబోతున్నాయ్? ఆరోగ్యరంగానికి ఈసారి ఎలాంటి ప్రాధాన్యత ఎలా ఉంటుందనిౕ. 2025 ా×ఎజు%: బడ్జెట్‌పై కోటి ఆశలు.. పేద, మధ్యతరగతి వారిని నిర్మలమ్మ కరుణించేనా.?ఏపీ కూడా కేంద్రంపై భారీ ఆశలు పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం రాష్ట్రంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పోలవరం, అమరావతి విషయంలో 2024 బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి ప్రాధాన్యత ఇచ్చింది .పోలవరం ప్రాజెక్టుకు రూ. 12500 కోట్లను కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో కొంత మేరకు విడుదల కూడా చేసింది. ఈ ప్రాజెక్టును 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. నిర్ణీత సమయంలో ప్రాజెక్టు పూర్తి చేయడానికి డబ్బులు అవసరం. ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. మెట్రో రెండో దశకు రూ.24, 269 కోట్లుఅలాగే ఆర్ఆర్ఆర్ కు రూ.34,367 కోట్లు ఇవ్వాలని కోరుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు సమర్పించాయి. మరో వైపు హైదరాబాద్ మెట్రో రెండో దశకు రూ.24, 269 కోట్లు అవసరమవుతాయి. ఇక మూసీ పునరుజ్జీవం కోసం రూ. 14, 100 కోట్లను కేంద్రం ఇవ్వాలని అభ్యర్థిస్తోంది. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అవాస్ యోజన కింద నిధులు కేటాయించాలని%ౌ% వీటితో పాటు కేంద్ర ప్రభుత్వ స్పాన్సర్డ్ స్కీమ్స్ కింద రాష్ట్రానికి రూ. 1800 కోట్లు రావాల్సి ఉందని బడ్జెట్ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి గుర్తు చేస్తోంది.)తెలంగాణలో పథకాలు, ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల కోసం..తెలంగాణ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో భారీ ప్రాజెక్టలకు శ్రీకారం చుట్టింది. రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో, మూసీ పునరుజ్జీవం వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతోంది. ఈప్రాజెక్టుల కోసం రూ. 1.63 లక్షల కోట్లు నిధులు అవసరమవుతాయి. పెద్దన్న మాదిరిగా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోదీని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోరారు.)కేంద్రబడ్జెట్‌పై తెలుగు రాష్ట్రాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. అసలు ఉచిత పథకాలతో రెండు రాష్ట్రాలు ఆర్థికంగా ఒడిదుకులు ఎదుర్కొంటున్నాయి. మరి ఈబడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాల ఆశలను కేంద్రం నెరవేరుస్తుందా..? భారీ ప్రాజెక్టులకు కేంద్రం సపోర్ట్ ఉంటుందా..?ఇవాళ ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్‌లో రైతులు, పేదలు, మహిళలు, యువతపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఈసారి బడ్జెట్‌లో పలు రంగాల పన్నులు తగ్గించాలని కేంద్రం నిర్ణయించినట్టు సమాచారం. గ్రామీణ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు హౌసింగ్ ఫర్ ఆల్ పేరుతో స్కీం ప్రవేశపెట్టే అవకాశం ఉందట. ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్న నిర్మలా సీతారామన్‌ను.. రూ.10లక్షల వరకు పన్ను మినహాయింపు కోరుతున్నారు వేతనజీవులు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై ఏపీ, తెలంగాణ భారీ ఆశలే పెట్టుకున్నాయి. కేంద్రం నుంచి లక్షన్నర కోట్లకు పైగా తెలంగాణ ఆశిస్తోంది. రీజినల్ రింగ్ రోడ్‌కి సుమారు 35వేలకోట్లు ఇవ్వాలని తెలంగాణ కోరుతోంది. మూసీ ప్రక్షాళనకు రూ.14వేలకోట్లు, మెట్రో ఫేజ్-2కి రూ.24వేలకోట్లు.. మిగతా స్కీమ్స్‌కి కూడా పెద్దఎత్తున నిధులు తెలంగాణ కోరుతోంది. అటు పోలవరం, అమరావతి అభివృద్ధికి మరిన్ని నిధులు ఏపీ కావాలంటోంది.